# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, సెప్టెంబర్ 3 2023 పేజీలు





### కాంగ్రెస్ పాలనలో

## ప్రజలకు మిగిలింది కన్నీళ్లే

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం ఏల్గూర్ రంగంపేట, సంగెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎల్గూర్ రంగంపేట గ్రామంలో రూ 40 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామపంచాయతీ భవనాలకు శంఖు స్థాపన, రూ 82 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక లను ప్రారంభించారు. అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన సంగెం, కుంటపల్లి, గాంధీ నగర్, కొత్తగూడెం, ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్, బక్కోజినాయక్ తండా గ్రామాలలోని 1200 మంది రైతులకు గాను 1 కోటి 29 లక్షల 19 వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడటమే కాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంపై విషప్రచారాల చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలవుతున్నాయన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు మేలు చేసే ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఆదర్శంతమైన పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, రైతుబంధు కన్వీనర్లు, ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ ఎమ్మెల్యే అరూరి

- నేరుగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 3, 14 వ డివిజన్లకు చెందిన 31 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 31 లక్షల 03 వేల 596 రూపాయలు, 6 గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్షల 78 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆరోగ్యశ్రీ లో వర్తించని వ్యాధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలిత యాదవ్, కార్పొరేటర్లు జన్ను శిభారాణి-అనిల్ , తూర్పాటి సులోచన-సారయ్య, డివిజన్ ప్రెసిడెంట్ రాజు, నరసింహ, రైతు బందు మండల అధ్యక్షులు శ్రీనివాస్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో

## సిస్టమాటిక్ ఓటరు నమోదు

- తమ నిస్వార్థ సేవకు, స్వచ్ఛంద సేవకులు కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెల్లడి
- కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక బాధ్యతగా శనివారం ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం
- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి






**హసన్‌పర్తి, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్-ఎస్) వాలంటీర్లు, విద్యార్థి కార్యాచరణ కేంద్రం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ వరంగల్) ఆధ్వర్యంలో సిస్టమాటిక్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని క్యాంపస్ ఆడిటోరియంలో నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ

-మిగతా 2లో

## ప్రజల అందుబాటులో సైబర్ ఠాణా

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్**



**వరంగల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర సేవల కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ వినియోగంతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలపై అదే రీతిలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరమైన ప్రదేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో క్షేత్ర స్థాయిలో అధికారులతో

-మిగతా 2లో

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో

# సిస్టమాటిక్ ఓటరు నమోదు



**మొదటి పేజీ తరువాయి....** ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్ సామాజిక బాధ్యతగా సిస్టమాటిక్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేసినందుకు ప్రిన్సిపాల్ ని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ను, అధ్యాపకులను, సాక్, ఎన్ఎస్ఎస్ విద్యార్థి సంఘంను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు తమ ఓటు హక్కును పొందడానికి యువతరం నమోదు చేసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ద్వారా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (ఎస్విఈఈపి) ని కూడా ఆమె నొక్కి చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారిగా, పౌరుల ప్రాథమిక బాధ్యతగా ఓటు వేయడం ద్వారా విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం ఓట్లు పోలయ్యాయని, అయితే పట్టణ ప్రాంతాల్లో 70 శాతం మాత్రమే నమోదవుతున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న యువత తప్పనిసరిగా తమ ఓటరు-ఐడిని నమోదు చేసుకోవాలి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో ఓటర్-ఐడి నమోదు గురించి అవగాహన కల్పించాలని, విద్యార్థి సంఘాన్ని ఉత్సాహభరితమైన ఓటరుగా చైతన్యపరచాలని తెలిపారు. హన్మకొండ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, శ్రద్ధా శుక్లా విద్యార్థి ఔత్సాహికులతో ముచ్చటించారు. ప్రతీ ఒక్కరికీ సహనం, పట్టుదల, స్థిరత్వం వంటి పి స్క్వేర్ సి (పి2సి) సూత్రాన్ని కలిగి ఉండటం ద్వారాను, అంతే కాకుండా విద్యార్థులు ఆత్మగౌరవం పై దృష్టి పెట్టాలని సూచించారు. సామాజిక సేవ చేస్తున్న కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వారి పట్టుదల, క్రమ శిక్షణతో కూడిన ఓటర్ నమోదు పనికి గాను ఆమె అభినందించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు, వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యు) లోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలోని చేపట్టిన స్వచ్ఛంద సేవలను అభినందించారు.

కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి ఓటర్-ఐడి నమోదు ప్రారంభోత్సవం సందర్భంగా అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. మా ఇన్‌స్టిట్యూట్‌లో 80 శాతం మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. మిగిలిన విద్యార్థుల ఓటర్ నమోదు మా క్యాంపస్‌లో జరుగుతోంది క్యాంపస్‌లో 100 శాతం ఓటరు గుర్తింపు నమోదు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు అందుకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతమైంది, అంతే కాకుండా విద్యార్థులు స్వచ్ఛంద సేవకులు తమ నిస్వార్థ సేవకు గాను జిల్లా కలెక్టర్, అధికారుల నుండి వాలంటీర్స్ ప్రశంసలు అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో సమాజానికి సమష్టిగా తోడ్పాటు అందించడంలో విలువైన అనుభవాన్ని పొందారు. ఇటువంటి కార్యక్రమాలు మెరుగైన సమాజాన్ని సృష్టించడంలో సహాయపడటమే కాకుండా యువ మనస్సులను రూపొందించడంలోను, వారి మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇతర అతిథులు డీఆర్‌డీఓ ఎ శ్రీనివాస్, నోడల్ అధికారి హరిప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డా సిహెచ్ సతీష్ చంద్ర, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి శంకర్, స్టూడెంట్ అఫైర్స్ అసోసియేట్ డీన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం నరసింహారావు, హెడ్, పిఎస్‌డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి ప్రభాకరా చారి, డాక్టర్ వి చంద్ర శేఖర్ రావు, ఎస్ రమేష్ అధ్యాపకులు, సిబ్బంది 100 పైగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల అందుబాటులో సైబర్ ఠాణా



**మొదటి పేజీ తరువాయి....** కల్సి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ భవన ప్రాంగణంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు కు అవసమైన మౌళిక సదుపాయల ఏర్పాటు తోపాటు, అధికారులు, సిబ్బంది కేబిన్లు, సైబర్ ల్యాబ్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో చర్చించ్చారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ద్వారా సైబర్ బాధితులకు వేగంగా సహకారన్ని అందజేయడంతో పాటు, సైబర్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు, నేరస్తుల అరెస్టు చేపడుతారు. ఇందులో కోసం ఒక ఏసిపి, ఒక ఇన్స్పెక్టర్, ముగ్గురు ఎస్ఐ లు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, పన్నెండు మంది కానిస్టేబుళ్ళు ఈ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తారు. సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ నిర్వహణ కోసం అవసరమైన వనరుల రాష్ట్ర పోలీస్ డిజిపి అంజనీకుమార్ ప్రత్యేక చర్యలు గైకొనడం జరుగుతోందని. ఇకపై సైబర్ బాధితులు సామాజిక మద్యామాలైన ట్విట్టర్/టిఎన్‌సైబర్‌బ్యూరో, ఫేస్‌బుక్/టిఎన్‌సైబర్‌బ్యూరో/, ఇన్‌స్టాగ్రామ్/టిఎస్‌సైబర్‌బ్యూరో/ ద్వారా ఄ ౼ ని హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యూఏ.ఎంఈ/9187 12672222 లింక్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, ఏసిపి లు విజయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, సంతోష్, ఆర్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## నిత్య కృషీవలుడు...

# ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి కోటి 43 లక్షల రూపాయల నిధులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**కమాన్ పూర్ సెప్టెంబర్ 2(మనం న్యూస్):** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషితో గోదావరిఖని ప్రజల మరో చిరకాల వాంఛ నెరవేరబోతోంది. గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా సమీపంలోని ప్రభుత్వ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి కోటి 43 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు ఉండగా, అందులో ఐదింటికి పక్కాభవ నాలు ఉన్నాయి. కానీ ఫైవ్‌ఇంక్లైన్ చౌరస్తా సమీ పంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సొంత భవనంలేక, అరకొర వసతులతో అద్దె భవనంలో కొనసాగుతోంది. సరిపడా స్థలంలేక, సౌకర్యాల లేమితో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, స్వంత భవనం ఉంటే రోగులకు మరింత మెరుగైన సేవలందించవచ్చని, భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరుతూ కోరుకంటి చందర్ కేసీఆర్‌కి, మంత్రి హరీష్ రావు కి గతం లో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన సి యం, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా తన ప్రాతి ని ధ్యం మేరకు యు.పి.హెచ్.సి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేసీఆర్, హరీశ్‌రావ్‌కి చందర్‌కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## గొప్ప మనసు చాటుకున్న జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్



**మల్హర్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు సాయం అందించి భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ తమ గొప్ప మనసు చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు తన ప్రోటోకాల్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళ్తే రుద్రారం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మూడెత్తుల రమేష్ తన కుటుంబంతో కలిసి బస్వాపూర్ నుండి రుద్రారం వస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోగా రమేష్ కుటుంబ సభ్యులు గాయపడ్డారు. కాగా, ఆ సమయంలో అటుగా వెళ్తున్న భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ క్షతగాత్రులను చూసి చెలించిపోయారు. వెంటనే గాయపడిన రమేష్ కుటుంబాన్ని తన ప్రోటోకాల్ వాహనంలో ఆమె దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. హాస్పటల్ కి తరలించి వైద్య సౌకర్యం కల్పించి గాయపడిన కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## వైయస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

### -వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాణ్ రాజ్..




**కాజీపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిందామని వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ నాయకుడు మునిగాల కళ్యాణ్ రాజ్ పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేరరెడ్డికి 14వ వర్ధంతి సందర్భంగా హన్మకొండలోని స్పందన మానసిక విలాంగుల మధ్య వర్ధంతిని పురస్కారించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునిగాల కళ్యాణ్ రాజ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు.ఆయన మరణం పేద ప్రజలకు తీరనిలోటనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రమరుపుల చరణ్,ఫ్రాసిక్ జాషువా,పూజారి సత్యనారాయణ,స్పందన వ్యవస్థాపకులు సుచరిత రెడ్డి,ఇతరులు పాల్గొన్నారు..

# నిరాశ్రయులకు గూడు కల్పించడమే గృహాలక్ష్మి పథకం ఉద్దేశ్యం

### -అర్హులైన వారందరికీ దశలవారీగా గృహాలక్ష్మిని వర్తింపజేస్తాం
### -బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ నిరాశ్రయులుగా ఉండకుండా అందరికి గూడు కల్పించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గృహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం ద్వార ఇల్లు కట్టుకునేవారికి 3 లక్షల రూపాయలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలమేరకు మండల కేంద్రంలో గృహాలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన నూతన గృహా నిర్మాణ పనులను కంది కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, కృష్ణ చైతన్య లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గూడు లేని నిరుపేదలందరికి దశలవారీగా ఈ పథకంలో ఎంపిక చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు పునాది (బేస్‌మెంట్) దశలో లక్ష రూపాయలు, గోడలు కట్టిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీలకతీతంగా పూర్తి పారదర్శకంగా ఈ పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు రమేష్, గుగులోతు రాజు, బండి చంద్రమౌళి, రుద్రమాచారీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** ఘనపూర్ మండల కేంద్రం లో దివంగత ముఖ్యమంత్రి మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోలి పాక సతీష్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు అనంతరం సతీష్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల మధ్య బ్రతికే ఉన్నారు వైఎస్ రాజశేఖరరెడ్డి అతను ప్రజల కోసం పనిచేస్తూ 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్ మెంట్, రిజర్వాయర్ ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కుతుందని ఏనాడూ కూడా రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు పనిచేసేవారు వారు చేసిన అభివృద్ధి పనులు ఎవరు మర్చిపోలేని తెలుపు చున్నాను ఆనాడు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీని కాపాడుటలో వెన్నుదన్నుగా ఉన్నాడని ఎంతోమంది నాయకులను కార్యకర్తలను తయారు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కినది అన్నారు పంచ కట్టి ఒక రైతు లాగా ఆయన చేసిన పాదయాత్ర ఇప్పటికీ మర్చిపోలేదని అన్నారు గ్రామాలలో వైఎస్ పేరు చెప్తే కన్నీరే తప్ప ఎవరు ద్వేషం కోపం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం ఉపేందర్. జంపాల శ్రీనివాస్.పొన్న శేఖర్. పొన్న మధు. ప్రసాద్.రమేష్ తదతరులు పాల్గొన్నారు

# ఎస్ఎస్‌సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సాకేత పాఠశాల

### -పాఠశాలలో చదివిన విద్యార్థికి ఎంబీబీఎస్ లో సీటు
### -సేవా దృక్పథంతో విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం




**హసన్‌పర్తి, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలంలోని భీమారం 55 డివిజన్లో గల సాకేత పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి మంజుల తెలిపారు. 2006లో పాఠశాల స్థాపించిన స్థాపించి ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు పాఠశాల యాజమాన్యం ధనార్జనె స్వార్థంతో కాకుండా సేవా దృక్పథంతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ అన్ని రంగాలలో వారిని ప్రోత్సహిస్తూ ఎస్ఎస్సి ఫలితాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యను అందిస్తున్నారు. సాకేత. పాఠశాలలో చదివిన విద్యార్థిని నెదునూరి శివాంజలి ఇటీవల ఎంబిబిఎస్ లో సీటు సాధించి తమ పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివాంజలిని పాఠశాల యాజమాన్యం డాక్టర్ దేవులపల్లి వేణుగోపాల్, దేవులపల్లి మంజుల పాఠశాలలో అభినందించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాల స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యతోపాటు కార్పొరేట్ స్థాయిలో అన్ని రంగాలలో శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకుగాను పాఠశాల ప్రిన్సిపాల్ దేవులపల్లి మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా. అవార్డు అందుకున్నారు .తమ పాఠశాల లో చదివే విద్యార్థులకు విద్యతోపాటు మేధస్సుకు పదును పెట్టె క్విజ్ పోటీలు , వైజ్ఞానిక ప్రదర్శనతో సృజనాత్మకత , సైన్స్ పై అవగాహన పెంచుతూ తమ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దంత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్నటువంటి హరితహారం లో భాగంగా విద్యార్థులతో పాటు యజమాన్యం చుట్టుపక్కల మొక్కలు నాటడం మొక్కలను కాపాడాలని విద్యార్థులు సైకిల్ యాత్ర చేపట్టమన్నారు. విద్యార్థులతో నగరంలోని అనాధాశ్రమాలను సందర్శించి అనాధలకు పండ్లు పంపిణీ చేయడం పాఠశాలలో విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడానికి బహుమతులు అందజేశామన్నారు. విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి వారి యొక్క ప్రతిభా వెలికితీయడం విద్యార్థులకు సైన్స్ పై అవగాహన పెంచడం తో పాటు జిల్లా, రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ కార్యక్రమాలకు పంపించడం అక్కడ తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఇన్స్పైర్ పోటీలు నిర్వహించి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపించామని అన్నారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటుట ,పాఠశాలలో వివిధ కల్చరల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** శనివారం చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కాంటెస్టెంట్ వార్డ్ మెంబర్ మైదం మాణిక్యం, మైదం మల్లయ్య, మాదారపు అభిషేక్, మాదారపు ఎనోష్ బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా. కండువా కప్పి పార్టీలోకి దొంతి మాధవరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్న బోయిన రమేష్, ఆవుల రాములు, రామపాటి అధ్యక్షులు చిన్నం కుమార్, నాదారపు చరణ్ కుమార్, మాజీ ఎంపిటిసి రాములు, నంద సోమయ్య, చీకటి చిన్న, రాజు, ఓరగంటి ప్రభాకర్, జక్కుల సల్మా, అనుముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**పర్వతగిరి, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** పర్వతగిరి మండల నూతన తహశీల్దార్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన టి వెంకటస్వామి ని బిఆర్ఎస్ నాయకులు మండల కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఎమ్మార్వో ఈ మండల ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయాలని వారు కోరారు. అనంతరం ఎమ్మార్వో మండల ప్రజలకు సేవ అందజేస్తానని ప్రజల సమస్యలు వారి అవసరాలకు అనుగుణంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ పల్లెపాటి శాంతిరథన్ రావు,మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్ రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎనుగల్ సతీష్, బొట్ల భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

### -కాంగ్రెస్ జిల్లా నాయకులు కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** ఘనపూర్ మండల కేంద్రం లో దివంగత ముఖ్యమంత్రి మహ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోలి పాక సతీష్ అధ్వర్యంలో నివాళులు అర్పించారు అనంతరం సతీష్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల మధ్య బ్రతికే ఉన్నారు వైఎస్ రాజశేఖరరెడ్డి అతను ప్రజల కోసం పనిచేస్తూ 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్ మెంట్, రిజర్వాయర్ ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కుతుందని ఏనాడూ కూడా రాజకీయాల కోసం కాకుండా ప్రజలకు పనిచేసేవారు వారు చేసిన అభివృద్ధి పనులు ఎవరు మర్చిపోలేని తెలుపు చున్నాను ఆనాడు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్టీని కాపాడుటలో వెన్నుదన్నుగా ఉన్నాడని ఎంతోమంది నాయకులను కార్యకర్తలను తయారు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కినది అన్నారు పంచ కట్టి ఒక రైతు లాగా ఆయన చేసిన పాదయాత్ర ఇప్పటికీ మర్చిపోలేదని అన్నారు గ్రామాలలో వైఎస్ పేరు చెప్తే కన్నీరే తప్ప ఎవరు ద్వేషం కోపం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభం ఉపేందర్. జంపాల శ్రీనివాస్.పొన్న శేఖర్. పొన్న మధు. ప్రసాద్.రమేష్ తదతరులు పాల్గొన్నారు .

# కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు




**కేయూ, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎన్.ఎస్.యు.ఐ యూత్ కాంగ్రెస్ మరియు విద్యార్థి నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో దివంగత మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిపరకాల నియోజకవర్గ శాసనసభ టికెట్ ఆశావాహులు సోల్తి.కిరణ్ గౌడ్‌లి గారు పాల్గొని నివాళు లు అర్పించారు అనంతరం లిసోల్తి. కిరణ్ గౌడ్‌లి మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పాలనలో అన్ని వర్గాల వారికి సమూచిత న్యాయం జరిగిందని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్. వైఎస్ఆర్ గారికి దక్కుతుందని ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వమే ఫీజు చెల్లించే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టి ఉన్నత చదువులు అందించిన ఘనత వైయస్సార్ గారికి దక్కుతుందని అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ 104.108 సర్వీసులు రైతులకు ఉచిత విద్యుత్తు రైతు రుణమాఫీ మహిళలకు పావలా వడ్డీకే రుణాలు రెండు రూపాయలకే కిలో బియ్యం అభయ హస్తం రాజీవ్ ఉద్యోగ శ్రీ ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ వైయస్సార్ గారు ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన అన్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణన్ మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా కాకతీయ యూనివర్సిటీ నుండి ఉన్నటువంటి విద్యార్థి ఉద్యమ నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్లు ఇవ్వాలని రాష్ట్ర అధిష్టానాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పాషా, విద్యార్థి నిరుద్యోగ నాయకులు అంబాల.రాజేష్,విద్యార్థి ఉద్యమ నాయకులు సుధగాని మధు గౌడ్,అన్వేష్,మహేందర్,శ్రీను,కృష్ణ,మపి ా,నాగరాజు,అన్వేష్,రమేష్,బన్నీ, మొదలగు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు వైఎస్సార్



**పర్వతగిరి, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి వైఎస్సార్ అని యూత్ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ రాజశేఖర రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ మాట్లాడుతూ ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యా దాత. ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాత. పంట ఎండినా నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత భూ పంపిణీ, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహా నేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్ ,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగం వెంకన్న, దెబ్బెట నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్, బొట్ల కుమార్ ,గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాము, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని పంప్ హౌస్ లో పనిచేస్తున్న పంప్ హౌస్ ఆపరేటర్ కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ అందే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్టేషన్ఘన్పూర్ పంపు ఆపరేటర్ల (సైట్) అధ్యక్షులు గోపగోని కౌశిక్ తెలిపారు.శనివారం పంప్ హౌస్ దగ్గర దాదాపు 40 మంది కార్మికులు నిరసన మరియు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 400 మంది కార్మికులు పంప్ హౌస్లలో పనిచేస్తున్నారని స్టేషన్ఘన్పూర్ పంప్ హౌస్ వద్ద 40 మంది కార్మికుల పనిచేస్తూ గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు ఉద్యోగ భద్రత లేదు పిఎఫ్ సౌకర్యం కల్పించడంలో కాంట్రాక్టర్ కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని విధులను నిర్వహిస్తున్న మాకు జీతాలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు ఇప్పటివరకు మాకు పిఎఫ్ కట్టడం లేదని నెలవారీ జీతాలు రాకపోవడంతో మా కుటుంబాలు మావి పిల్లలను చదివించుకునే పరిస్థితి లేదని ఇదేమి న్యాయం అని అడుగుతే తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మమ్మల్ని తొలగిస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో మాలాంటి యువకులు ఎంతోమంది పనిచేశారని తెలంగాణ సాధిస్తే మా బతుకులు బాగుపడతాయని ఉద్యోగాలు వస్తాయని ఉన్న ఉద్యోగాలకు భద్రత ఉంటుందని భార్యా పిల్లలతో కుటుంబం తో చాలా సంతోషంగా ఉంటామని అనుకుంటే 14 సంవత్సరాలు చేస్తున్న మాకు ఈరోజు ఉద్యోగ భద్రత కరువైందని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని జీతాలు పడితే ఉద్యోగాల నుండి తొలగింప ఇదెక్కడి న్యాయం. అంటూ వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని లేనియెడల మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సుభాష్ సంపత్ రాజ్ మహేష్ రజినీ రెడ్డి వెంకన్న రఘు లతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

**వేతనాలు వెంటనే చెల్లించాలి**

**కార్మికులను తొలగిస్తే ఊరుకునేది లేదు: సిఐటియు కార్యదర్శి యాకయ్య**

స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలో పంపు హౌస్ లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి యాకయ్య డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంప్ హౌస్ లో పనిచేస్తున్న కార్మికులు. పంప్ హౌస్ ఏ కాకుండా విద్యుత్ శాఖకు సంబంధించిన విధులను కూడా నిర్వహిస్తున్నారని నాలుగు నెలలు జీతాలు రాకపోయేసరికి కుటుంబం వీధిన పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కావున వెంటనే కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించాలని తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని వారి కుటుంబాలకు అండగా నిలిచి ఆందోళనలు చేపడతామని అన్నారు .

# సెప్టెంబర్ 5న ఘనంగా గురుపుజోత్సవ వేడుకలు

**- బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం**
**-అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 1980 మంది ఉపాధ్యాయులకు సత్కారం**
**-మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అరూరి**



**వరంగల్, సెప్టెంబర్ 2, మనం ప్రతినిధి :** సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో సెప్టెంబర్ 5 న నిర్వహించనున్న గురుపుజోత్సవ వేడులపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 226 ప్రభుత్వ పాఠశాలలు, 30 రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేస్తున్న 1989 మంది ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన "మన బడి మన బాధ్యత" కార్యక్రమంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు, స్టడీ మెటీరియల్ అందిస్తూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలాల వారిగా మండల విద్యా శాఖ అధికారులకు శాలువాలు పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. గురుపుజోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన స్థానిక సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మన బడి మన బాధ్యత కోఆర్డినేటర్ దోమ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెట్టండి సారు అంటూ వచ్చి కుప్పకూలిన వృద్ధురాలు





**-పేదలకు అందాల్సిన పెన్షన్ విధానంలో ముసలవ్వ చోటులేదు కానీ కేసీఆర్ కు పాలభిషేకాలా ?**
**-పొద్దటి నుండి ఎమ్మెల్యే కోసం క్యాంపు ఆఫీసులో పడిగాపులు కాసిన వృద్ధురాలు..**
**-కళ్లముందే కుప్పకూలిన వృద్ధురాలు.. పట్టించుకోని ఎమ్మెల్యే**

**పర్వతగిరి, (వర్ధన్నపేట), సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించిన విఓఏ ల జీతాల పెంపును రాఖీ పౌర్ణమి సందర్భంగా సీఎం కెసిఆర్ ప్రకటించిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం లో ఉన్న విఓఏ వర్కర్లు అందరూ కలసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. విఓఏ కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ని




# ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**-ప్రత్యేక పూజలు, అన్నదానం**
**-నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి**



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో అట్టహాసంగా జరిగాయి. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి ఆధ్వర్యంలో చిల్పూరు గుట్ట బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం, నియోజకవర్గ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో జనసైనికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. పారుశుధ్య కార్మికులతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవగుణంతో నేడు ప్రజల గుండెల్లో అగ్రస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో దేశం గర్వించదగ్గ స్థాయిలో నిలుస్తారని తెలిపారు. ఎంతో మంది సామాన్య యువతను రాజకీయ నాయకులుగా అవకాశం కల్పించారన్నారు. జనసైనికుడిగా ప్రయాణం మొదలై నేడు నియోజకవర్గ ఇంచార్జ్ వరకు నన్ను ప్రోత్సహించారని వ్యాఖ్యనించారు. రాబోయే రోజుల్లో అధినేత ఆశీస్సులతో జనసేనపార్టీ నియోజకవర్గంలో పోటీ చేసి మార్క్ చూపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులిగిల్ల సైదులు యాదవ్, బాషాబోయిన సమ్మయ్య, మునిగాల పవన్, మహమ్మద్ రజాక్, గాదె విజయ్, పోలె ప్రశాంత్, శెట్టే రాజేష్ యాదవ్, అక్కినపల్లి సాయి, మెడిద ప్రశాంత్ రెడ్డి, సంజయ్, బన్నీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్, పెద్దిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన ముస్లింలు

**-మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**-బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి**



చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో గల ఈద్గాలు, ఖబరిస్తాన్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి 43 లక్షల రూపాయల నిధులు మంజూరు అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ముస్లింలు శనివారం మండల కేంద్రంలో ముఖ్య మంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచన చేయని విధంగా మజీద్ ల అభివృద్ధికి నిధులు మంజూరు అయినాయని ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక కృషితోనే ఇది సాధ్యమైందని అన్నారు. పేద ముస్లిం యువతుల వివాహానికి షాదీ ముబారక్ పథకంతో 100116 రూపాయలు అందిస్తున్నారని, యువతకు ఉపాధి కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు ఇస్తుందని అన్నారు. ఈద్గాలను ముస్లింల పవిత్ర స్థలాలుగా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పడి నుండి ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేవని, హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి అన్ని పండుగలు జరుపుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఈద్గాలను అభివృద్ధి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల కన్వీనర్ కుండె మల్లయ్య, ముస్లిం మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడు ఎండి అయ్యూమ్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎంఎ గఫ్ఫార్, ఖాదర్పేట ఎంపిటిసి దారావతు శ్రీను, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, ఎండి. రఫీక్, యాకుబ్ పాషా, బషీర్, అమీర్, సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా

**-తాటిచెట్టుపై నుండి పడిన కార్మికులను పరామర్శించే సమయం రాజకీయ నాయకులకు లేదా**
**-సేఫ్టీ మోకులు తక్షణమే అందించాలి**
**-కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**కాజీపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** గీత కార్మికుల ప్రాణలంటే అధికార పార్టీకి లెక్కలేకుండా పోయిందని, వృత్తిలో ప్రాణాలు కోల్పోకుండా సేఫ్టీ మోకులు అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి,సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఫాతిమా నగర్ లో జరిగిన గీతా కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది మొత్తం 600 మంది వరకు గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి జారిపడుతుండగా, దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మిగతావారికి శాశ్వత అంగవైకల్యం సంభవించి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, గీత కార్మికుల కుటుంబాలలో ఇన్ని పరిణామాలు సంభవిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ఆధునీకత లేక ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే ఏ ఒక్క రాజకీయ నాయకుడు, ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించడం లేదని, వృత్తిలో ప్రాణ రక్షణ లేకపోవడంతో వృత్తి కనుమరుగవుతుందని ఆయన ఆందోళన చెందారు. గీత వృత్తిలో ప్రాణహాని లేకుండా కేవలం పదివేల రూపాయలతో తయారవుతున్న సేఫ్టీ మోకును గీతా కార్మికులకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందంటే, గీతా కార్మికుల ప్రాణాలపై, గౌడ కులాల పట్ల అధికార పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని విమర్శించారు. ఓట్ల వేటలో ఇంటింటికి వెతుక్కుంటూ వెళ్తున్న నాయకులకు తాటిపై నుంచి గాయపడిన గీతా కార్మికులను, మరణించిన కుటుంబాలను ఏ ఒక్క నాయకుడు పరామర్శించకపోవడం గీతా కార్మిక లోకాన్ని, గౌడ జాతి ని విస్మయానికి గురిచేస్తుందని అన్నారు. ఓట్ల కోసం, రాజకీయాల కోసం వచ్చే అధికార పార్టీ నాయకులను గీతా కార్మికుల కోసం ప్రభుత్వం ఏం చేసిందో అడగాలని, వారిని నిలదీసి ప్రభుత్వానికి సెగ తగిలేలా నిరసనలు తెలపాలని ఆయన కోరారు. ఇకనైనా గౌడ మేధావులు స్పందించి గీతా కార్మికుల కోసం ముందుకు రావాలని, గౌడ మేధావుల మౌనం గీతా కార్మికుల పాలిట శాపంగా కాకూడదని ఆయన తెలిపారు. తక్షణమే గీతా కార్మికులందరికీ సేఫ్టీ మోకులందించి ఎటువంటి ప్రాణ నష్టం కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే గీత కార్మిక ఉద్యమాన్ని ఉదృతం చేసి రాబోయే ఎన్నికల్లో గీతా కార్మిక, గౌడ కులాల బలాన్ని నిరూపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లూగర్ రంగంపేటలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి









**-రూ 40 లక్షలతో నూతన గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలకు శంఖుస్థాపన..**
**-రూ 82 లక్షలతో పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, సిసి రోడ్లు ప్రారంభం.**
**-అకాల వర్షాలకు పంట నష్టపోయిన 663 మంది రైతులకు 70 లక్షల 70 వేల 750 రూపాయల విలువచేసే చెక్కులు అందచేత**

**సంగెం, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** సంగెం మండలం ఎల్లూగర్ రంగంపేట గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ 82 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించిన స్మశానవాటిక, పల్లెప్రకృతివనం, సిసి రోడ్లు ప్రారంభం, రూ 40 లక్షలతో నూతన గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 663 మంది రైతులకు గాను 70 లక్షల 70 వేల 750 రూపాయల విలువైన చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, రైతులు, ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** శనివారం చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కాంటెస్టెంట్ వార్డ్ మెంబర్ మైదం మాణిక్యం, మైదం మల్లయ్య, మాదారపు అభిషేక్, మాదారపు ఎనోష్ బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా. కండువా కప్పి పార్టీలోకి దొంతి మాధవరెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్న బోయిన రమేష్, ఆవుల రాములు, రామపాటి అధ్యక్షులు చిన్నం కుమార్, నాదారపు చరణ్ కుమార్, మాజీ ఎంపిటిసి రాములు, నంద సోమయ్య, చీకటి చిన్న, రాజు, ఓరగంటి ప్రభాకర్, జక్కుల సల్మా, అనుముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం

**-ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్న డా శ్రీనివాస్ వర్మ**




**వరంగల్, సెప్టెంబర్ 2, మనం న్యూస్ :** నిత్యం సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రభుత్వానికి, ప్రజలకు చేరవేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు వారి కుటుంబాలకు ఎంతో కొంత సేవ చేయాలనే సదుద్దేశంతో వర్మ చెస్ట్ హాస్పిటల్లో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని వరంగల్ గవర్నమెంట్ ఐటీఐ ఎదురుగా, ములుగు రొడ్డు లో గల వర్మ చెస్ట్ హాస్పిటల్లో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డా శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా డా శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు అనినిత్యం వార్తలను సేకరించి, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు చెరవెస్తున్న మీడియా ప్రతినిధులకు వారి కుటుంబాలకు నా వంతుగా సేవ చేయాలనే సదుద్దేశంతో ఈ ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డా శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆస్తమా, సిఓపిడి, క్షయవ్యాధి బ్రాంకైటిస్, దగ్గు, ఊపిరితిత్తుల్లో నీళ్ళు/ చీము చేరడం ఛాతీ లో గాలి చేరడం, (న్యూమోతోరాక్స్) ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, న్యుమోనియా ఆయాసం, పిల్లి కూతలు, ఛాతీ నొప్పి, తదితర వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా చూస్తామని, ఉచితంగా మందులు కూడా ఏర్పాటు చేస్తామని, అలాగే కంప్యూటర్ ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు కూడా ఉచితంగా చేస్తామని డా శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ అవకాశాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో పనిచేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు వారి కుటుంబ సభ్యులు వినియోగించు కోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాలు హాస్పిటల్ లో గల మా ఫోన్ 9849981847/9700686060 నంబర్లను సంప్రదించగలరని డా శ్రీనివాస్ వర్మ అన్నారు.